18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 16 సెప్టెంబర్ 2024 | పేజీలు 9


## విశ్వ మానవాళి కోసం మహమ్మద్ ప్రవక్త రాక

### నేడు మిలాద్-ఉన్-నబీ... విద్యుత్ దీప అలంకరణలతో ముస్తాబవుతున్న మసీదులు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం ప్రవక్త మహమ్మద్‌ను విశ్వ శాంతి కోసం,విశ్వ మానవాళికోసం అల్లాహ్ నియమించారని అందుకే ఆయన జన్మించిన రోజున ఆయనను స్మరించుకుంటూ ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మహమ్మద్ ఎంపిక య్యాడు. ముస్లిములందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి పేర్కొనబడింది.

**మిలాద్ ఉన్-నబీ విశిష్టత....** సూఫీ లేదా బరేల్వి ముస్లింలు ఇస్లాం యొక్క చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ఈద్ మిలాద్-ఉన్-నబీ లేదా ఈద్-ఎ-మిలాద్‌గా జరుపు కుంటారు. దీనిని వ్యవహారిక అరబిక్‌లో

# పరిశ్రమల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 84 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని, స్కిల్డ్ మ్యాన్ పవర్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని ఎంపీ డాక్టర్ గురుమూర్తి అన్నారు. ఆదివారం రామతులసి కల్యాణమండపంలో ఛాంబర్ అఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పరిశ్రమల అభివృద్ధి కోసం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పలు రకాల ఎంఎస్‌ఎంఇ గ్రాంట్స్ ఉన్నాయని కానీ ఆ నిధులను ఒక ఆర్గనైజేషన్ మినహా మిగిలిన 29 ఆర్గనైజేషన్లు ఉపయోగించుకొన్నట్లు లేదన్నారు. ఆ ఒక్క ఆర్గనైజేషన్ మాత్రమే రూ.25కోట్ల నిధులను వినియోగించుకొన్నదని తెలియజేశారు. మిగిలిన ఆర్గనైజేషన్లు కూడా ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తిరుపతి ఛాంబర్ అఫ్ కామర్స్ వారు చొరవ తీసుకొని ముందుకొస్తే తన వంతు సహకారం అందింస్తానని తెలియజేసారు. కామన్ ఫెసిలిటీ సెంటర్స్ కోసం ఇచ్చే నిధులకి కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తంలో సబ్సిడీ ఇస్తుందని కానీ వీటిని వినియోగించుకోవడం లేదన్నారు. అందరికి సౌలభ్యంగా ఉండే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వంలో ప్రస్తుతం వైజాగ్‌లో మాత్రమే ఉన్నటువంటి ఎంఎస్‌ఎంఇ ప్రాంతీయ కార్యాలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు




తీసుకోవడం జరిగిందని త్వరలోనే తిరుపతిలో ఆ కార్యాలయం ఏర్పాటు అవుతుందన్నారు. మౌలిక సదుపాయాలు సరిగా ఉన్నపుడే ఆ ప్రాంతాలలో కొత్త పరిశ్రమలు వస్తాయని, వాణిజ్య రంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా తిరుపతి పార్లమెంటు పరిధిలో 742 కిలోమీటర్ల పరిధిలో జాతీయ రహదారులు అభివృద్ధి చేసేందుకు వివిధ ప్యాకేజీల కింద టెండర్లు పిలిచారని త్వరలో పనులు

మిగతా 2లో

## కమనీయం కాణిపాక బొజ్జ గణపయ్య తిరుకళ్యాణం

**అశ్వ వాహనంపై విహరించిన ఈశ్వర పుత్రుడు**

**తిరుకళ్యాణంలో వేలాది సంఖ్యలో భక్తులు**

**కాణిపాకం, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం బిక్షాండి వేషధారణ తోపాటు ప్రత్యేక ఉత్సవ విగ్రహాలకు అభిషేకంతో తిరు కళ్యాణాన్ని కనివిని ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే స్వామివారు ఆదివారం రాత్రి అశ్వ వాహనంపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి ఏడాది కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారికి నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారికి దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఉదయం భిక్షాండి వేషధారణతో పూజలు నిర్వహించారు. అలాగే ఉదయం సాయంత్రం కాణిపాక పరిసర ప్రాంతాలలోని గాండ్ల కులస్తులచే అంగరంగ వైభవంగా వేలాదిమంది గాండ్ల కులస్తులచే పాల కళాశాలతో అభిషేకాన్ని నిర్వహించి కమనీయంగా తిరు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ తిరు కల్యాణానికి రాష్ట్రం నుండి కాకుండా ఇతర రాష్ట్రాలలోని గాండ్ల కులస్తులు కూడా పాల్గొనడం ఈ ఎడాది బ్రహ్మోత్స వాలలో విశేషం. అలాగే రాత్రి 44బొమ్మసముద్రం, తిరువనం పల్లి, చింతమాకులపల్లి తదితర ఉభయదారుల చేత విశ్వ వాహన ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం కాణిపాక ఆలయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గురుప్రసాద్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన భిక్షాండి వేషధారణ పూజకు ఆలయ సిబ్బంది



## పాత కక్షలతో వ్యక్తిపై దాడి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన భాధితుడు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పాత కక్షల కారణంగా ఓ వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని వడ్డిపాలెం గ్రామం వద్ద చోటు చేసుకుంది. భాదితుడి తెలిపిన వివరాలు మేరకు మండలంలోని వడ్డీపాలెం గ్రామానికి చెందిన ఆళ్ల మణి తమ సొంత పనులు నిమిత్తం పెళ్ళకూరుకి వెళ్లి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో వడ్డిపాలెం దగ్గర రోడ్డు పక్కన ఉన్న హెూటల్ దగ్గరికి వచ్చేసరికి అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మూకమ్ముడిగా కర్రలతో తలపై దాడి చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదును అందుకున్న స్థానిక ఎస్సై కె.నాగరాజు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.






## విశ్వ మానవాళి కోసం మహమ్మద్ ప్రవక్త రాక

(మొదటిపేజీ తరువాయి)

నబీద్, మౌలిద్ అని కూడా పిలుస్తారు. ఈ పండుగను ఇస్లామిక్ క్యాలెండర్‌లో మూడవ నెల అయిన రబీఅల్-అవ్వల్ సందర్భంగా సూఫీ, బరేల్వి ముస్లింలు జరుపుకుంటారు.

**చరిత్ర.. ప్రాముఖ్యత....** ముహమ్మద్ ప్రవక్త (స.అ) 570లో రబీ అల్ అవ్వల్ పన్నెండవ రోజున మక్కాలో జన్మించారని కొందరు ముస్లింలు నమ్ముతారు. “మవ్లీద్” అనే పదానికి అరబిక్ భాషలో జన్మనివ్వడం లేదా బిడ్డను కనడం అని అర్థం అయినప్పటికీ, ఈద్-ఇ-మిలాద్ కూడా ప్రవక్త వర్ధంతి అని నమ్ముతారు. ఈజిప్టులో మొదట అధికారిక పండుగగా జరుపు కున్నారు. ఈద్-ఎ-మిలాద్ వేడుకలు 11వ శతాబ్దంలో మరింత ప్రాచుర్యం పొందాయి. ఆ సమయంలో ఈ ప్రాంతంలోని షియా ముస్లింల యొక్క అప్పటి పాలక తెగ మాత్రమే సాధారణ ప్రజలకు బదులుగా పండుగను జరుపుకునేవారు. ఈద్-ఎ-మిలాద్‌ను 12వ శతాబ్దంలో సిరియా, మొరాకో, టర్కీ, స్పెయిన్‌లు జరుపుకోవడం ప్రారంభించాయి. వెంటనే కొన్ని సున్నీ ముస్లిం వర్గాలు కూడా ఈ రోజును జరుపుకోవడం ప్రారంభించాయి.

**ప్రవక్త ఎప్పుడు పుట్టారంటే...** చరిత్రను పరిశీలిస్తే.. మహమ్మద్ ప్రవక్త సౌదీ అరేబియాలోని క్రీ.శ. 570లో పుట్టాడని, క్రీ.శ 632 సంవత్సరంలో తన తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. మిలాద్-ఉన్-నబి పండుగ రోజున ముస్లింలందరూ కచ్చితంగా మసీదులు, ఇతర ప్రాంతాల్లో ప్రార్థనలు చేస్తారు. ఖురాన్ పఠనం, మసీదుల్లో ప్రసంగాలు వంటివి నిర్వహిస్తారు.

## అన్నదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వినాయక చవితిని పురస్కరించుకొని నగర పరిధిలో మండప నిర్వాహకులు భారీ గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆదివారం తుమ్మలగుంట గ్రామపంచాయతీ ఉప్పరపల్లి నడివీధిలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొడ్ల కరుణాకర్ రెడ్డి హాజరై భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామస్తులకు వినాయక చవితి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ రాయల్, వంశీ, సురేష్, హరి, చంద్ర, మునిరత్నం పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుమలలోని ఎస్.వి.హైస్కూల్లో 1996 - 1997 పదవ



తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు 27 సంవత్సరాల తర్వాత ఆదివారం తిరుపతిలోని ఒక ఫంక్షన్ హాల్లో చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంకు విచ్చేసిన స్నేహితులందరూ గత 27 సంవత్సరాలకు ముందు పదవ తరగతిలో విద్యను అభ్యసించిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ క్షేమ సమాచారాలను పంచుకుంటూ ఎంతో సరదాగా ఆటపాటలతో గడిపారు స్నేహితులందరితో కలిసి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. కంటికి దూరమైన మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహమని ప్రతిరోజు మనం మాట్లాడుకోకుండా ఉన్నా గాని మనకు అవసరమైనప్పుడు మనకు ధైర్యం ఓదార్పు చెప్పే నేస్తం ఉన్నాడని నమ్మకం మనకు కొండంత ధైర్యాన్ని మనసుకు ఉపసమనాన్ని ఇస్తుందని అందుకే నిజమైన స్నేహితులు కంటికి దూరమైన మనసుకు దగ్గరగా ఉంటారని ఒక్కొక్కసారి కుటుంబ సభ్యులతో కూడా చెప్పుకోలేని కొన్ని సమస్యలను ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించుకోవడం స్నేహితులుగా మనకున్న గొప్పవరమన్నారు.

## ఎద్దుల పరుగు పందేలకు పూతలపట్టు ఎమ్మెల్యే హాజరు

**యాదమరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం, ఎగువ పాతపాళ్యం గ్రామంలో ఎద్దుల పరుగు పందెం పోటీలు ఆదివారం ఘనంగా జరిగింది. ఎగువ పాతపాళ్యం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎద్దుల పరుగు పందెం పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్‌కి మండలనాయకులు ఘన స్వాగతం పలుకగా, గ్రామస్తులు పుష్పాలు వెదజల్లి అపూర్వం ఆహ్వానించారు. అనంతరం ఎద్దుల పరుగు



పందెల పురస్కరించుకుని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ,ఎద్దుల పరుగు పందెలను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని, పరుగు పందెల సమయంలో వీక్షకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిర్వాహుకులు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మురార్జీ యాదవ్, జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు విజయేంద్ర యాదవ్, మండల నాయకులు, కార్యకర్తలు, ఎగువ పాతపాళ్యం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభం కానున్నాయని అన్నారు. అలాగే తిరుపతి రైల్వే స్టేషన్ కూడా రూ.300కోట్లతో అద్భుతంగా నిర్మాణం జరుగుతుందని రైల్వే కనెక్టివిటీ కూడా పెరుగుతుందన్నారు. రేణిగుంట రైల్వే స్టేషన్ కూడా రూ.200కోట్ల నిధులతో అభివృద్ధి చేయనున్నారని త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని తెలియజేసారు. చెన్నై, వైజాగ్ ఇండస్ట్రియల్ కారిడార్ మరియు చెన్నై, బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కి దగ్గరగా ఉండటం తిరుపతి పార్లమెంటుకి కలసి వచ్చే అంశమన్నారు. గత ఐదు సంవత్సరాలలో దాదాపుగా 27803 కోట్ల రూపాయలతో 65 పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని వాటి ద్వారా 43213 మందికి ఉపాధి లభించిందన్నారు. ప్రముఖ దేవాలయాలు ఉన్న మన ప్రాంతంలో ఆలయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చేసుకొనే విధంగా అడుగులు ముందుకు వేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆలయాలకు అవసరమైన వస్తువులను ఎంఎస్‌ఎంఇ ద్వారా పరిశ్రమలను ప్రారంభించి మన ప్రాంతంలోనే తయారు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో రాజకీయాలకి, పార్టీలకి అతీతంగా ముందుకు వెళ్లాలని కోరారు. తిరుపతి నగరంలో ఆతిధ్య రంగానికి మంచి అవకాశాలు ఉన్నాయని పేరెన్నిక కలిగిన పెద్ద హొటల్స్ తో కలిసి ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. తిరుపతి పట్టణంలో మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటులో భాగంగా




స్విమ్స్ ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ గుర్తించాలని కోరడం జరిగిందన్నారు. ఆయన మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఇలు ప్రోత్సహిస్తేనే ఈ మ్యాన్‌పవర్ తిరుపతిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందన్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడతాయని చెప్పారు. తిరుపతిలో ఎంఎస్‌ఎంఇల నిర్మాణానికి 238 ఎకరాల భూమి అవసరమవుతుందని చెప్తున్నారని కానీ 500 ఎకరాలలో యూనివర్సిటీ నిర్మిస్తేనే ఎంఎస్‌ఎంఇ లకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇందుకోసం తాను కూడా ప్రయత్నం చేస్తానన్నారు. వారికి రావలసిన ప్రయోజనాలు అందేలా తాను కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతానని అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి క్షేత్ర స్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని వాటి గురించి తాను పార్లమెంటులోనూ సంబంధిత సెక్రటరీలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# కమనీయం కాణిపాక బొజ్జ గణపయ్య తిరుకళ్యాణం

(మొదటిపేజీ తరువాయి)



ఉభయదారులుగా వ్యవహరించడం జరిగింది. అలాగే ఈ వాహనాల సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శేఖర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలోని మూలవిరాటుకు ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకారాలతో పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారిని అశ్వ వాహనంపై అధిష్టింపజేసి కాణిపాక పురవీధులలో విహరింపజేసి భక్తులకు దర్శనాన్ని కల్పించారు. తిరుకళ్యాణం వాహన సేవలలో గాండ్ల కులస్తుల రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, జిల్లా అధ్యక్షులు ఏఆర్.కుమార్, గాండ్ల తెలికుల అధ్యక్షులు భూపేష్, గిరిబాబు, కాణిపాక మాజీ ఉప



సర్పంచ్ గాండ్ల శ్రీనివాసులు, కృష్ణ, కేటీ షణ్ముంలతో పాటు అశ్వ వాహనానికి బలిజ కులస్తులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి... పలువురికి తీవ్రగాయాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు - చౌడేపల్లి రహదారిలో పెద్దపంజాణి మండలంలోని దాసనంపల్లి సమీపంలో ఆదివారం సాయంత్రం బొలెరో బోల్తా పడిన సంఘటనలో ఒకరు దుర్మరణం చెందగా పదిమంది పైగా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు రాయలపేట సమీపంలో గల మారపల్లికి చెందిన మల్లికార్జున (40), రాజు (35), అప్పయ్య(60), రాము (35), గుర్రప్ప (65), లలిత (40), కాంతమ్మ (50), వెంకటమ్మ (45), నరేష్(27), కృష్ణ కుమార్ (25), దేవమ్మ (40), మణి (40), వెంకటరమణ (45) మరి కొంతమంది పలమనేరు సమీపంలోని కొలమాసనపల్లికి ఓ బోలోరో వాహనంలో వెళ్లి తిరిగి వస్తుండగా, బైరెడ్డిపల్లి మండలం ధర్మపురి అగ్రహారం కు చెందిన ఎల్లప్ప కుమారుడు సుబ్రమణ్యం (55) ద్విచక్ర వాహనంపై కూరగాయల కొత్తపల్లికి వెళ్లి స్వగ్రామానికి బయలుదేరాడు. పెద్ద భయ్యాని మండలం దాసనంపల్లి సమీపంలోకి రాగానే బొలోరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొని అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సుబ్రమణ్యం తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, బొలేరోలో ప్రయాణిస్తున్న అందరూ తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, 108 వాహనం ద్వారా గాయపడిన వారిని పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా గణపయ్య నిమజ్జనం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఏర్పాటుచేసిన వినాయక చవితి తొమ్మిదవరోజు ముగియడంతో ఆదివారం దాదాపు గణనాధుని విగ్రహాలు నిమజ్జనానికి తరలించారు. భక్తులు వినాయకుని సన్నిధిలో ఊట్టు కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు నిమజ్జన యాత్ర ర్యాలీగా అటహాసంగా కొనసాగించారు. నవరాత్రులు వివిధ రకాలతో పూజలు ఘనంగా పూజించిన గణేష్ నికి భక్తులు వీడ్కోలు పలికారు. గ్రామ వీధుల్లో సంబరాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. కొన్నిచోట్ల వినాయకుని లడ్డు వేలం నిర్వహించారు. నిమజ్జన ప్రాంతాల సాంస్కృతిక నృత్యాలు ఆలరించారు. సీఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మోక్షగుండం సేవలు ఆదర్శనీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఇంజనీర్లకు మోక్షగుండం విశ్వేశ్వరాయ సేవలు ఆదర్శనీయమని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. సిఎండి సంతోషరావు మాట్లాడుతూ మోక్షగుండం ఇంజనీర్‌గా అనేక నిర్మాణాత్మక పనులను చేపట్టి ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచారన్నారు. ఆయన పేద కుటుంబంలో జన్మించినప్పటికీ నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సమాజాభివృద్ధిలో మరపురాని పాత్రను పోషించారన్నారు. పనినే దైవంగా భావిస్తూ, రోజుకు 18 గంటలపాటు పనిచేసిన ఆయనను అప్పట్లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో గౌరవించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ప్రజెక్ట్స్ (ఎఫ్ఎసి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్ డి) జె.రమణాదేవి, జనరల్ మేనేజర్లు రామచంద్రరావు, మురళి, భాస్కర్ రెడ్డి, వెంకటరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**విశ్వేశ్వరయ్య ఇంజనీర్లకు ఆదర్శం...** భక్తుల కష్టాలను తెలుసుకుని తిరుమలకు ప్రాజెక్టుల రూపశిల్పి మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎందరో ఇంజనీర్లకు ఆదర్శనీయమని పలువురు ఇంజనీర్లు కొనియాడారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఆదివారం ఎన్ఎస్ఎస్, స్కూల్‌ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వియు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మాజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కేఎల్ నారాయణ, ఏపీఎస్పీడీసీఎల్ మాజీ సీఎండి పి.గోపాల రెడ్డి, రిటైర్డ్ ఎస్ఈ ఎమ్.దేవేంద్రనాథ్ రెడ్డి హాజరై ప్రముఖ ఇంజనీర్ మోక్షగండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించి ఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వీసీ వీరారెడ్డి, ప్రొఫెసర్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జోస్నా, కల్పన, ఎమ్.పల్లవి, ఆర్.దివ్య, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.




## రోడ్డంతా గుంతల మయం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కేశవ కుప్పం పంచాయతీలో రోడ్డు అధ్వానంగా మారింది. కత్తెరపల్లి నుంచి కేశవ కుప్పం గ్రామానికి వెళ్లే మార్గం దారి పొడవునా గుంతల మయం ఏర్పడింది కంకర తేలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 15 సంవత్సరాల క్రితం ఈ మార్గంలో రోడ్డు వేశారు. అప్పటినుంచి దాని బాగోగులు పట్టించు కోక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. రోడ్డు మధ్యలో అక్కడక్కడా ఒక అడుగులో మేర గుంతలో ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలు బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈద్ మిలాద్ ఉన్ నబీ ప్రభుత్వ సెలవు దినం కావడం వలన సెప్టెంబర్ 16 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని రద్దు చేసామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సోమవారం వినతులతో రావొద్దని, రానున్న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం: ఎమ్మెల్యే

### మృతుని కుటుంబానికి రూ.5లక్షలు చెక్కు అందజేత

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మొగిలి ఘాట్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శంకర్ రెడ్డి కుటుంబానికి గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ రూ.5లక్షల చెక్కును ఆదివారం అందజేశారు. గంగాధర్ నెల్లూరు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి మొగిలి ఘాట్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఎమ్మెల్యే థామస్ ఆ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5లక్షల చెక్కును కుటుంబీకులకు అందజేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని, కుటుంబీకులకు మనోధైర్యం కల్పించారు.



## దళిత మహిళను కొట్టిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా పెద్ద కడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో దళిత మహిళను విద్యుత్ స్తంభానికి కట్టేసి కొట్టిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని పలమనేరు జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డి.వి. మునిరత్నం, మణి, పార్థసారథి డిమాండ్ చేశారు. పలమనేరులో జాతీయమానవ హక్కుల కార్యాలయంలో గుర్రం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మహిళ అధ్యక్ష, కార్యదర్శులు సరస్వతి, సుమతి మాట్లాడుతూ కల్లుకుంట గ్రామంలో దళిత యువకుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్న పాపానికి అగ్రకులదారులు కన్నెర్ర చేసి అమ్మాయి కుటుంబీకులను రెచ్చగొట్టి దళిత మహిళపై దాడి చేయడమే కాకుండా కరెంటు స్తంభానికి తాళ్లతో కట్టేసి కొట్టడం దుర్మార్గమన్నారు. విషయం తెలుసుకున్న మండల పోలీసులు హుటాహుటిన గ్రామానికి వెళ్లి మహిళను ఆమె రెండో కొడుకును కాపాడగలిగారని, లేకుంటే తల్లి బిడ్డను చంపేసేవారని ఘాటుగా విమర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన మానవత్వం లేని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, డిమాండ్ చేశారు. బాధితులను పోలీసులు కాపాడిన విధంగానే కేసు విచారణను కూడా నిష్పక్షపాతంగా దుర్మార్గుల వెనుక రాజకీయ ప్రమేయం ఉన్నా ఉపేక్షించకుండా దర్యాప్తు చేసి శిక్ష పడే విధంగా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నిర్వీర్యం చేసినందుకే దేశ, రాష్ట్రాల్లో బడుగు బలహీన మైనార్టీ వర్గాలపైన విపరీతమైన దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దేవరాజులు, వినోద్ కుమార్, శివన్న, ఆనంద్, బాబు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## సావిత్రికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సావిత్రికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. తిరుపతి విశ్వం విద్యాసంస్థలు ప్రాంగణంలో జరిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగిది. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ మనువడు డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం శర్మ ముఖ్య అతిధిగా విచ్చేశారు. అయన చేతులు మీదుగా సావిత్రి అవార్డును అందుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137వ జయంతిని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉపాధ్యాయులలో స్థానికంగా నిర్వహించిన సామాజిక సేవలను ఆధారంగా ఈ అవార్డులకు ఎంపిక చేశారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సేవా దృక్పథంతో కంటి వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం గ్లోబల్ స్పిరిచువల్ ట్రస్ట్, లిటిల్ రోస్ హై స్కూల్ జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా బెంగళూరుకు చెందిన శంకరా కంటి ఆసుపత్రి వైద్యులచే స్థానిక లిటిల్ రోస్ హైస్కూల్‌లో ఆదివారం ఉచిత వైద్య కంటి శిబిరాన్ని నిర్వహించారు. చిత్తూరు పరిసర ప్రాంతాలకు చెందిన కంటి సమస్యలతో బాధపడుతున్న వారు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నా రు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు దిశా అగర్వాల్, లిటిల్ రోస్ హై స్కూల్ కరస్పాండెంట్ గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ సేవా దృక్పథంతో నడుపుతున్న గ్లోబల్ స్పిరిచ్యువల్ ట్రస్ట్, లిటిల్ రోస్ స్కూల్ శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఉచిత కంటి వైద్య పరీక్షల్లో ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచిత రవాణా భోజనం వసతిని ఏర్పాటు చేసి ఉచితంగా బెంగుళూరు శంకరా కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు చెప్పారు. వైద్యుల సూచన మేరకు ఉచితంగా లెన్స్ అమర్చనున్నట్లు తెలిపారు. శంకరా కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు కుప్పం అనంతపురం వీకోట ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా కంటి పరీక్షలు ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంతత్వ నివారణ సంస్థ అధికారులు, శంకరా కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు, సిబ్బంది, లిటిల్ రోస్ హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో సెప్టెంబర్ 17 వ తేదీన చేపట్టే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్య క్రమాన్ని విజయవంతం చేయడంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నులిపురుగుల దినోత్సవం నకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా వైద్య ఆరోగ్య శాఖ విద్యాశాఖ,ఐసిడిఎస్ సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలని తద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్య క్రమం రోజున ఏదేని కారణం చేత డీ వార్మింగ్ చేయ బడని పిల్లలకు మరలా సెప్టెంబర్ 25 న మాప్ అప్ రోజున ఆల్బెండ జోల్ మాత్రను చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.చేతులు పరిశుభ్రంగా ఉంచు కోవడం, శౌచాలయానికి వెళ్లి వచ్చాక చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా, పరిశుభ్రత ను పాటించడం ద్వారా నులి పురుగుల బారిన పడకుండా నివారించవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1-19 సం రాల లోపు వున్న పిల్లలకు కడుపు లో నులి పురుగులు నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెండ జోల్ 400 మిల్లీ గ్రాముల చప్పరించే మాత్రలను సంబంధిత విద్యా సంస్థలకు అందించాలన్నారు.ప్రతి ఒక్క అధికారి బాధ్యత తో నిర్వహించి ప్రతి 1-19 సంవత్సరాల వయస్సు వారికి మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండ జోల్ మాత్రను నమలి మింగించాలనన్నారు. జిల్లా లోని మొత్తం 5,466 పాఠశాలలో3,63,888 మంది విద్యార్థులకు మాత్రలు వేయడం జరుగుతుందని, 2,883 ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రాథమిక ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలో 2,36,691 మంది విద్యార్థులు,163 ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ విద్యార్థులు 43,787 మంది కలరని,బడి బయట పిల్లలు 10-19 - 4,486 మంది కలరన్నారు.2420 అంగన్వాడి కేంద్రాలలో 78,924 మంది విద్యార్థులు కలరని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు,సిడిపిఓలు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందనన్నారు.మొదటి రోజు 17 వ తారీఖున వంద శాతం పూర్తి కావాలని, ఏదేని కారణం చేత డీ వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా సెప్టెంబర్ 25 న మాప్ అప్ రోజున ఆల్బెండ జోల్ మాత్రను మాపప్ కార్యక్రమం లో పూర్తి చేయాలన్నారు.1-2 సం పిల్లలకు సగం మాత్ర 200,2-19 సం పిల్లలకు 400%ఎమ్జ% ఒక మాత్ర చప్పరిస్తూ మింగించాలని తెలిపారు. నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని అలాంటి వారందరికీ ఆల్బెండ జోల్ చప్పరించే మాత్రలను తప్పనిసరిగావేయించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని సంబంధిత శాఖల జిల్లా అధికారులు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఆరోగ్యవంతమైన భావి పౌరులను దేశానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అద్భుతాలు సాధించిన ఘనత విశ్వేశ్వరయ్యదే

## - ఆర్అండ్‌బి డీఈ దస్తగిరి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లోనే నిర్మాణ రంగంలో అద్భుతాలను సాధించిన ఘనత మోక్ష గుండం విశ్వేశ్వరయ్య దని ఆర్ అండ్ బి డిఈ దస్తగిరి అన్నారు. ఆదివారం ఉదయం చిత్తూరు నగరంలోని ఆర్ అండ్ బి అతిధి గృహ ఆవరణలో ప్రముఖ ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను, ఇంజనీర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. చిత్తూరు ఆర్కిటెక్ట్స్ అండ్ ఇంజినీర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్కిటెక్ట్స్, ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ అండ్ బీ డీఈ దస్తగిరి విలే కరులతో మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లోనే నిర్మాణ రంగంలో అద్భుతాల ను సాధించిన ఘనత మోక్షగుండం విశ్వేశ్వరయ్యకే దక్కుతుందన్నారు. ఆయన 1861 లో కర్ణాటక రాష్ట్రం, మైసూర్ లో జన్మించి ఇంజనీర్ వృత్తి చేపట్టారన్నారు. నిజాం నవాబుల పాలన రోజుల్లో హైదరా బాదు మూసీ నదికి వరదలు వచ్చిన సమ యంలో, నిజాం నవాబు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సలహాను తీసుకొని డ్యామ్ ను నిర్మించార న్నారు. అదే రీతిలో కావేరి జలాల సమస్య వచ్చినప్పుడు సైతం కృష్ణా బ్యారేజ్ నిర్మించింది కూడా ఆయనే అన్నారు. తిరుమలకు ఘాట్ రోడ్డు నిర్మించి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వ్యక్తిగా మోక్ష గుండం విశ్వేశ్వరయ్య గుర్తింపు పొందారన్నా రు. నేటి ఇంజనీర్లు ఆయనను ఆదర్శంగా తీసుకొని మరింత నిర్మాణాత్మకమైన ప్రాజెక్టు లను నిర్మించాలని పిలుపునిచ్చారు. అనం తరం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూజలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ అండ్ బి అధికారులు, చిత్తూరు ఆర్కిటెక్స్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే జయప్రకాష్, కార్యదర్శి ఎల్ విజయకుమార్, కోశాధికారి కే గుణశేఖర్, సభ్యులు ఎన్ జ్యోతిశ్వరన్, సురేంద్రరెడ్డి, టి కేదార్‌నాథ్, టీ బాలాజీ పాల్గొన్నారు.





## చెంగాళ్ళమ్మ సన్నిధిలో చాగంటి కోటేశ్వర్ రావు దంపతులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని కాళంగి నది తీరాన వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఆదివారం ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వర్ రావు దంపతులు దర్శించుకున్నారు, ఆలయం వద్ద చాగంటి దంపతులకు శ్రీనివాసు బాబు, మాజీ ఆలయ పాలకమండలి సభ్యులు ఆకుతోట రమేష్ స్వాగతం. పలికారు,అనంతరం చాగంటి కోటేశ్వరరావు దంపతులు ఆలయం లోని పరివార దేవతలను దర్శించి పూజలు చేశారు,అనంతరం చెంగాలమ్మను దర్శించుకుని పూజలు చేసి హారతులు అందుకున్నారు,ఈ సందర్భముగా వారికి అమ్మణ్ణి ఎదుట చేతులు మీదుగా ఆలయ మర్యాదలను అందించి వేదపండితుల చేత ఆశీర్వాదాలు అందజేశారు, అనంతరం ఆలయ ఆవరణం లోని చెంగాళమ్మ చెట్టును కూడా చాగంటి కోటేశ్వరావు దంపతులు దర్శించుకున్నారు.అక్కడ నుండి మన్నారు పోలూరుకు వెళ్లి అక్కడ ఉన్న చోళరాజుల నాటి శ్రీ అలఘు మల్లారి కృష్ణ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమ్ములో మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు మన్నెముద్దు పద్మజ, ఐత శ్రీధర్, కాకి శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే స్టేషన్లో సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ తనిఖీలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట, తిరుపతి స్టేషన్లో జరుగు అభివృద్ధి పనులపై తనిఖీలు చేపట్టిన సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ నాగ్య నాయక్. అనంతరం రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో విఐపి సైడింగ్ లో కలసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విధుల సమయంలో రిటైర్ అయినంతవరకు ఎటువంటి ప్రమాదాలు డ్యూటీలో చేయని వారికి యాక్సిడెంట్ ఫ్రీ అవార్డులు స్టేషన్ మాస్టర్‌గా పాయింట్స్ మెన్లగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జి జయంత్ కుమార్, వైస్ చైర్మన్ ఆర్ ఎస్ జ్ఞాన శేఖర్, పోసిన వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి, రవి విజయ్ కుమార్, సి జయసీలన్ తిమ్మారెడ్డి, రవీంద్రన్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పూల వారి కండ్రిగలో జల్లికట్టు జోష్...

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొమరగుంట పంచాయతీకి చెందిన పూల వారి కండ్రిగ గ్రామంలో ఆదివారం జల్లికట్టు జోష్ ను నింపింది. గ్రామంలో జల్లికట్టును నిర్వహించడానికి యువకులు వారం నుండి ముమ్మర ఏర్పాట్లు చేశారు. జల్లికట్టులో పాల్గొనడానికి మండలంతో పాటు రామచంద్రపురం, చంద్రగిరి, శ్రీ రంగరాజపురం, వెదురుకుప్పం మండలాల నుండి కోడెగిత్తలను తీసుకువచ్చారు. జల్లికట్టును వీక్షించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. జల్లికట్టులో అల్లేనుఏర్పాటు చేశారు. అల్లి నుండి కోడెగిత్తలను జనం పైకి వదిలారు. కోడెగిత్తలు పరుగులు తీస్తూ జనం పైకి పరుగులు తీసాయి. కోడెగిత్తలను నిలువరించడానికి యువకులు పోటీలు పడ్డారు. కొన్నిటిని నిలువురించగా, మరికొన్ని యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. కోడెగిత్తలకు అమర్చిన చెక్క పట్టీలను దక్కించుకున్న యువకులు కేరింతలు కొడుతూ వెనుతిరిగారు. మరి కొంతమంది కోడెగిత్తలను నిలువురించే ప్రయత్నంలో స్వల్పంగా గాయపడ్డారు. జల్లికట్టుతో పూల వారి కండ్రిగ జనసంద్రంగా మారింది.





## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న ఎస్పీ మణికంత

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ను సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్న చిత్తూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మణికంతచండోలు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం పూర్ణకుంభంతో, మేళతాళాలతో, ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. వేదపండితులు మంత్రోచ్చారణతో సహస్ర నామాలతో అర్చన చేశారు. అమ్మవారి పుష్పమును కోరగా అమ్మవారు కరుణించి పుష్పం ఇచ్చారు.అనంతరం యస్పి మాట్లాడుతూచిత్తూరు జిల్లా బాధ్యతలు తీసుకొని ఐదు నెలలు అవుతుందని,అప్పటి నుండి అమ్మవారి దర్శనం చేసుకోవాలని అనుకుంటున్నానని,ఐతే నేడు అమ్మవారు కటాక్షించారని, ఇక్కడకు అనునిత్యం భక్తులు మన చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి నే కాకుండా అటు కర్ణాటక,ఇటు తమిళనాడు నుండి భక్తులు వస్తుంటారని, కావున ఎప్పటికప్పుడు ఇక్కడ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నామని,ఇక రానున్న విజయదశమి నవరాత్రులకు అధిక సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేస్తామని,ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్, ఆలయ కార్య నిర్వాహణాధికారి ఏకాంబరం, చౌడేపల్లి పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.







కార్యక్రమంలో మాట్లాడుతున్న డివిఆర్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మధు కృష్ణారెడ్డి, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డి.బి.ఆర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మధు కృష్ణారెడ్డి

## జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### - డిబిఆర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మధుకృష్ణారెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వృత్తిపరంగా జర్నలిస్టులు విజయవంతమైన సేవలు అందించాలంటే మానసిక,పని ఒత్తిడిని అధిగమించడంపై ప్రధానంగా దృష్టి సారించాలని డిబిఆర్ అండ్ ఎస్ కే ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మధు కృష్ణ రెడ్డి అన్నారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం డిబీఆర్ అండ్ ఎస్.కె ఆసుపత్రి ఆధ్వర్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు చేపట్టిన కొన్ని ప్రాథమిక వైద్య పరీక్షల్లో అనారోగ్య సమస్యలను గుర్తించామన్నారు. అలాంటివారికి తమ ఆసుపత్రిలో ఉచితంగా మెరుగైన వైద్య పరీక్షలను నిర్వహిస్తామన్నారు.40 ఏళ్లు పైబడిన మహిళలు,60 ఏళ్లు పైబడిన పురుషులకు పూర్తిస్థాయిలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ప్రెస్ క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా 2 ఏళ్ల పాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యుల సంక్షేమం,ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశామన్నారు.అనారోగ్య సమస్యలు గుర్తించిన వారికి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఆర్ హాస్పిటల్ జనరల్ మెడిసన్ డాక్టర్ తులసీరామ్, మెడికల్ ఆంకాలజీ డాక్టర్ వెంకటేష్, న్యూరో సర్జన్ డాక్టర్ యుగంధర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్,దంత వైద్య నిపుణులు డాక్టర్ స్వప్న,పలు విభాగాల వైద్య నిపుణులు,వైద్య సిబ్బంది, ప్రెస్ క్లబ్ ట్రెజరర్ శ్రీకాంత్,ఈసీ మెంబర్లు వరప్రసాద్ రావు, సునీల్, సీనియర్ జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక సేవలో టీడీపీ నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎల్లప్ప రెడ్డి కోటర్స్‌లో స్థానికులు ఏర్పాటుచేసిన వినాయక స్వామిని టిడిపి నేతలు దర్శించుకున్నారు. పది రోజులు పాటు మండప నిర్వాహకులు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొనగా క్లస్టర్ ఇంచార్జ్ బిజి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు అన్నదానం పంపిణీ చేశారు. టిడిపి నాయకులు ఆనంద్ యాదవ్, మునిశేఖర్ రాయల్, రాజు, సుబ్రహ్మణ్యం, గోపి, వినాయక కమిటీ సభ్యులు అనిత, హేమ, డాక్టర్ విజయ్ కుమార్, ఉదయ్, నవీన్, వినాయక కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## దళారులు గుడిలో కనిపిస్తే చట్టపరమైన చర్యలు

### - శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎంవి ఎస్ ఎన్ మూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఇన్చార్జి ఇఓ ఎంవిఎసెన్ మూర్తి ఆదివారం దళారులను గుర్తించి నియంత్రించారు. పవిత్రోత్సవాల్లో పాల్గొన్న ఆయన ఆలయంలో అక్కడక్కడ దొంగతనంగా తిరుగుతున్న దళారులను బయటకు పంపించారు. యూనిఫామ్ లేకుండా గుర్తింపు కార్డు లేకుండా తిరుగుతున్న వారిని గుర్తించి సిబ్బందితో తరిమేశారు. మరోసారి ఆలయంలో కనిపిస్తే పోలీసులకు స్వాధీనం చేస్తానని వారిని హెచ్చరించారు. ఆలయంలోకి ఎవరు రావాలన్నా ప్రధాన ద్వారమైన కంచు గడపల నుంచే రావాలి. అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్పీఎఫ్.. హోంగార్డులు. సెక్యూరిటీ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిస్తే ఆలయంలోకి దళారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ రాలేరు. అంతేగాకుండా ప్రధాన ద్వారానికి సమీపంలో ఒక డిప్యూటీ ఇఓ, ఒక ఏఈవో ఉంటున్నారు. సుమారు పదిమంది సిబ్బందిని దాటుకొని ఆలయంలోకి దళారులు వెళ్లడం సాధారణంగా కష్టం. అయితే వీరందరూ చూసీ చూడనట్లు ఉంటున్నారు కాబట్టి దళారులు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నారు. ఈ విషయాన్ని ఇన్చార్జి ఇఓ గుర్తిస్తే దళారులు లేని ఆలయంగా మార్చడం చాలా సులభంగా భక్తులు తెలియజేస్తున్నారు. దళారులను ఆలయంలో లేకుండా చేస్తేనే గుడి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.

## దర్గా ఉరుసు, గంధోత్సవం విజయవంతం చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ హజరత్ ఖవాజా సయ్యద్ షా జంలేషా పీర్ చిస్తీయుల్ ఖాదరీ వలి అల్లావారి ఉరుసు వార్షిక గందోత్సవం హిందు, ముస్లింలు అందరూ కలిసి విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి పట్టణం పానగల్ దర్గా ప్రాంగణంలో దర్గా వారసులు. ఉరుసు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దర్గా పెద్దలు జహంగీర్ భాష మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా కొన్ని అనివార్య కారణాలవల్ల ఉరుసు గంధోత్సవాలు జరగలేదు, ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో దర్గా వారసులుగా మేమందరం కలిసిమెలిసి ఉరుసు గందోత్సవం జరపాలని నిర్ణయించాం. కావున రాబోవు దర్గా ఉరుసు గంధోత్సవం విజయవంతం చేయాలని తెలిపారు. దర్గా పెద్దలు బాబా ఫరీద్ మాట్లాడుతూ రాబోయే ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జరుగు ఉరుసు వార్షిక గందోత్సవమునకునకు అతిరథ మహారాజులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. దీనిలో పట్టణ ప్రజలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉరుసు కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు దర్గా ఉరుసు హిందూ, ముస్లింల కలయికతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంకు శాసనసభ్యులు డిఎస్పి శ్రీకాళహస్తి పట్టణం సిఐ సహకారంతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా పెద్దలు జహంగీర్ భాష, దర్గా సయ్యద్ అహ్మద్, బాబా ఫరీద్, జమ్రుద్దీన్ బాష, ఖాదర్ వల్లి, షకీరలీ, షఫీ, శ్రీనివాసులు రెడ్డి, నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, గరికపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అతిసారా వ్యాప్తి పట్ల స్పదించిన ఎమ్మెల్యే అమర్

### - నీటి కాలుష్యమే అతిసారాకు కారణంగా గుర్తింపు
### - తక్షణ చర్యలు చేపట్టాలని డీపీఓకు ఆదేశాలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయతీ కేంద్రంలో జరిగిన అతిసారా ఘటనపై పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమర్నాథ్ రెడ్డి తక్షణం స్పందించారు. గ్రామంలో అతిసార కారణంగా ఒకరు మృతిచెందగా 15 మంది చికిత్స పొందుతున్నట్టు తెలిసింది. దీంతో విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి బేలుపల్లి గ్రామానికి చేరుకున్నారు. అతిసారా సోకి చికిత్సలు పొందుతున్న బాధితులను కలసి పరామర్శించారు. బాధితుల పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు. అదేవిధంగా అతిసారాతో మృతి చెందిన మునెమ్మ(60) భౌతికయానికి నివాళులర్పించిన ఆయన వారి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం గ్రామంలోని ప్రతి వీధిలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ,పైప్ లైన్‌లను పరిశీలించిన ఆయన అతిసారాకు గల కారణాలపై గ్రామస్తులు మరియు అధికారులతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెండేళ్లుగా వాడకంలో లేని సింటెక్స్ ట్యాంక్ లో నిల్వ ఉన్న నీటి వాడకం కారణంగానే అతిసారా ప్రభలిందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఇక అదే విధంగా గ్రామ సరిహద్దుల్లోని చెరువులు కలుషితం కావడం, ట్యాంకులను శుభ్రపరచకపోవడం, కొంతమంది గ్రామ సమీపంలో వందలాది జీవాలను మేపుతుండడం కూడా అతిసారా సోకడానికి కారణమని గుర్తించిన ఆయన వెంటనే పారిశుద్ధ పనులతో పాటు పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ లక్ష్మీ, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లోకనాదం, పంచాయతీ కార్యదర్శి బాలాజీలతో పాటు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి తదితరులుపాల్గొన్నారు.



# మోక్షగుండం సేవలు మరువలేనివి



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కోట్లాదిమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడానికి మొదటి ఘాట్ రోడ్డును రూపకల్ప చేసిన మోక్షగండం విశ్వేశ్వరయ్య సేవలను మరువలేనివని బిజెపి జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి కొనియాడారు. 57వ ఇంజనీర్స్ డేను పురస్కరించుకొని ఆదివారం మోక్షగండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పుష్పాంజలు ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇంజనీర్లు అందరికీ మార్గదర్శకులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకోవడం మన కర్తవ్యం అని, ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి టి సుబ్రహ్మణ్యం రెడ్డి, చిత్రపు హనుమంతరావు, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, లక్ష్మీ పాల్గొన్నారు.

## నిరుపయోగంగా బస్సు షెల్టర్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీలో బస్సు షెల్టర్ నిరుపయోగంగా ఉంది. ప్రజల సౌకర్యం కోసం ఈ బస్సు సెంటర్ ను గతంలో నిర్మించారు అయితే ఈ బస్టాండ్ గురించి ఎవరు పట్టించుకోవడం లేదు. పిచ్చి మొక్కలు పెరిగిపోయి తరచూ విష పురుగులతో కనిపిస్తుండడంతో అక్కడ వేచి ఉండేందుకు జనం భయపడుతున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు దృష్టి సారించి ఉపయోగం లోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటి నగరం మేజర్ పంచాయతీ వద్ద శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రిమ్మర్స్ పాఠశాలలో భోజనం వితరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని నడింపల్లి గ్రామంలో ఉన్న రూరల్ ఇండియా మెడికల్ అండ్ రిలీఫ్ సొసైటీ (రిమ్మర్స్) పాఠశాలలోని పిల్లలకు పగడాల వాసుదేవరావు, పద్మ, వారి కుమార్తె పగడాల హన్సిక పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు అన్న దానం చేశారు. అక్కడ చదువుకుంటున్న పిల్లలకు భోజనం పెట్టడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు గాన కళాకారిణి ఎస్.సుకన్య తదితరులు పాల్గొన్నారు



## గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తా

**- ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గిరిజనుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ స్పష్టం చేశారు. పద్మావతి వసతి గృహానికి చేరుకున్న ఆయనను ఆదివారం గిరిజనులు నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పలువురు గిరిజన సోదరీ సోదరీమణులు తమ సమస్యలతో కూడిన వినతలు ఆయనకు అందజేశారు. అనంతరం ఇటీవల మృతి చెందిన బాణావత్ గుండాల నాయక్ సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## లడ్డూ వేలంలో రూ.2.2 లక్షల ఆదాయం

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** స్థానిక జారు వీధిలో 23 అడుగుల భారీ వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. లడ్డూ రూ. 2 లక్షల2 వేల 116లకు ఓ భక్తుడు దక్కించుకున్నాడు.



# ద్విచక్ర వాహన మెకానిక్‌లు సామాజిక దృక్పథంతో వ్యవహరించాలి

## - రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ద్విచక్రవాహన మెకానిక్‌లు సామాజిక దృక్పథంతో వ్యవహరించాలని చిత్తూరు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ సీఐ నెట్టి కంటయ్య సూచించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం చిత్తూరు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో చిత్తూరు నగర ద్విచక్ర వాహన మెకానిక్స్ సంఘం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి, జిజేయం చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు గురజాల చెన్నకేశవనాయుడు, ట్రాఫిక్ సిఐ నిత్య బాబు, చిత్తూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నెట్టికంటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు స్కూటర్ మెకానిక్స్ సంక్షేమంపై ప్రసంగించారు. ద్విచక్ర వాహన మెకానిక్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షలకు పైగా ద్విచక్ర వాహన మెకానిక్ లు ఉన్నారని, వారికి ఇప్పటివరకు సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో తమను అసంఘటిత కార్మికులుగా గుర్తిస్తే పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు అర్హులమవుతామని పేర్కొన్నారు. అదే విధంగా తమకూ ప్రమాద బీమా, ఈఎస్ఐ వర్తింపజేయడం, గుర్తింపు కార్డులు మంజూరు, ఆయా జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తమ అసోసియేషన్లకు స్థలంతో పాటు భవన నిర్మాణాలకు నిధులు మంజూరు, బిఎస్ – 6 ద్విచక్ర వాహనాల మరమ్మతులపై స్కిల్ ట్రైనింగ్ ఇప్పించడం తదితర న్యాయపరమైన అంశాలను పరిశీలించి అమలు చేసి తమను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. సంఘం చిత్తూరు నగర అధ్యక్షులు మురుగేష్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో తమ సంఘ భవనం నిర్మాణం కోసం సరిపడా 10 సెంట్ల స్థలాన్ని మంజూరు చేయాలని, ఇదివరకే స్థలం మంజూరు విషయంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ను కలిసామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. తమ మెకానిక్‌ల సంక్షేమ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలో ప్రజా ప్రతినిధులు అందరితోనూ సత్సంబంధాలను కొనసాగిస్తామని మురుగేష్ స్పష్టం చేశారు. కాగా ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఇస్మాయిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి లక్ష్మణరావు, చిత్తూరు నగర కార్యదర్శి బాలచంద్ర, సంయుక్త కార్యదర్శి ఎస్కే మస్తాన్, గౌరవాధ్యక్షులు ఎన్ మురుగ, నగర కోశాధికారి షణ్ముగరెడ్డి, నగర సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యులు మహమ్మద్ రఫీ, మనోహర్ రెడ్డి, సూరి, యువరాజ్, బంగారుపాళ్యం సంఘం గౌరవాధ్యక్షులు ఎస్ పురుషోత్తమ నాయుడు, ఈసీ సభ్యులు జాకీర్ భాష, చిట్టిబాబుతో పాటు దాదాపు 1000 మందికి పైగా ద్విచక్ర వాహన మెకానిక్ లు పాల్గొన్నారు.

# ఘనంగా టేప్ ఇంజనీర్స్ డే సెలబ్రేషన్స్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలో స్థానిక బైరాగి పట్టడలోని గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో టేప్ అధ్యక్షులు మట్లి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుడా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీమతి దేవి కుమారి, ప్రముఖ రచయిత కోట పురుషోత్తం హాజరైనారు. భారతరత్న మాన్యశ్రీ విశ్వేశ్వరయ్య సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. టేప్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ ఇంజనీర్ వెంకటరమణ దంపతులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో ఉచిత కంటే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేప్ చైర్మన్ టి వెంకటేష్ బాబు వైస్ ప్రెసిడెంట్ పి.నాగేశ్వరరావు, సెక్రెటరీ బుసా షణ్ముగం ట్రెజరర్ సుధాకర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ శివశంకర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ రఘురాం రెడ్డి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ సురేష్, శ్రీనివాసులు, బాలకృష్ణ, వసంతరావు, నరేష్, సందీప్ బంగారయ్య, శంకర్, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.






## అవార్డు గ్రహీత కూనాటి సురేష్‌కి సన్మానం

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కూనాటి సురేష్‌కి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆదివారం శ్రీకాళహస్తి ఆయన నివాసంలో కూనాటి సురేష్‌ని పూలమాల వేసి, దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల స్థానం ఉన్నతమైనదని, తల్లీ, తండ్రి తరువాత ఉన్నతమైన స్థానాన్ని గురువుకి ఇచ్చారని, అంతటి మహోన్నతమైన స్థానంలో ఉండి, విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కూనాటి సురేష్‌కి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.సురేష్ సాంఘిక శాస్త్రంలో దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఉపయోగపడేలా డిజిటల్ కంటెంట్ ను తయారు చేసారని, అలాగే అందులైన విద్యార్థులు కోసం ఆడియో టేప్ లను తయారు చేసారని, అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇచ్చారని తెలిసిందని, ఇటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపడుతూ, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న కూనాటి సురేష్ ని సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీవీ కిరణ్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, రవి నాయుడు, సుదర్శన్ నాయుడు, పామంజి సుబ్రహ్మణ్యం, ఢిల్లీ ప్రతాప్, ఈర్ల కిషోర్, కాంగ్రెస్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో కోసుకోవడం తప్పుడు కేసులు పెట్టడం



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు దాసరపల్లి వెంకటరమణ తప్పుడు కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు ఆ ముసుగులో బర్రెలు గొర్రెలు మేకలు దొంగతనాలు చేస్తూ ఈజీ మనీకి అలవాటు పడి తప్పుడు కేసులు పెడుతూ సొంత అన్న తమ్ముడు బంధువులని తేడా లేకుండా కేసులు పెట్టి మానసిక శోభకు గురిచేస్తూ సునకా ఆనందం పొందుతున్నాడు. కరెంట్ బిల్లు కట్టమంటే వాళ్ళ మీద కేసులు, అంగన్‌వాడీ కోడిగుడ్లు అడిగితే వాళ్ల మీద కేసులు, బహిరంగ ప్రదేశాలు మద్యం తాగవద్దు అంటే మహిళల మీద కేసులు, ఇలాంటి వందల కేసులు పెడుతూ జనాలను భయాందోళనకు గురిచేసి గ్రామాన్ని శాంతిభద్రత విషయంలో నాశనం చేస్తున్నాడు. మద్యంతాగడం, కేసులు పెట్టడం డబ్బులు డిమాండ్ చేసి రూ.500, రూ.1000 రూపాయలకు కేసులు విత్‌డ్రా చేయడం, పొలాలు అన్ని డబ్బులు తీసుకోవడం మళ్ళీ వాళ్ళ పొలాల్లో ఉన్న నిమ్మ చెట్లను మెరుపు చెట్లను వాళ్ళ ముఠాదిగా నరికించడం డబ్బులు డిమాండ్ చేయడం ఇదే ఆయన నైజం దానికి తోడుగా వాళ్ల భార్య వెంకటరమణమ్మ, డి.వెంకటేశు, వి.అనిల్, సిహెచ్. వెంకటేష్, పి.సంతోష్ తోడుగా ఉంటూ బర్రెలను గొర్రెలను దొంగతనం చేసే దాంట్లో అతని అనుచరులుగా ఉంటూ ఒక ముఠా మాదిరిగా ఏర్పడి జనాలను భయాందోళన గురి చేస్తున్నారు. మరిన్ని కేసులు పెట్టిస్తూ జనాలను భయాందోళన గురిచేస్తున్నారు. అందుకోసం స్థానిక వెంకటగిరి సర్కిల్ ఆఫీస్ నందు బాధితుల గోడును సీఐ ఏవి రమణకి తెలియజేశారు. అతని మీద సమగ్ర విచారణ చేసి తప్పుడు కేసుల నుండి మిమ్మల్ని కాపాడుతానని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాధితులకు హామీ ఇచ్చారు.

## మంత్రిని కలిసిన తెదేపా నాయకులు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని పెళ్లకూరు మండలానికి చెందిన కె. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరులోని అయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయనను శాలువాలతో సత్కారం చేసి పూలబొకే ను ఆయనకు అందించారు. అనంతరం మండలంలోని పలు విషయాలను అయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కందమూడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజషన్ వాఏపీఆర్డీ వారు నిరుపేదలకు సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా. చిట్టమూరు మండలం తిమ్మారెడ్డివాగు గ్రామంలో సంస్థ వారు సర్వే చేసి ఇళ్ళు కట్టుకోవడానికి ఎంపిక చేసిన అలగల బాలకృష్ణ – పోలమ్మ కుటుంబానికి రూ. పది లక్షల చెక్కును ఆ సంస్థ కోఆర్డినేటర్ ప్రియాంక ఆధ్వర్యంలో కుటుంబానికి దానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ద్వారా ఆదివారం చెక్కును అందజేశారు.

## ఘనంగా కలవగుంట భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువనేత కలవగుంట భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలవగుంట భరత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తొట్టంబేడు మండలం శివనాథపురం అమ్మ ఆశ్రమంలో అన్నదానం చేశారు. కేక్ కట్ చేసి వృద్ధులకు, అభిమానులకు పంచి పెట్టారు. కలవగుంట భరత్ రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కలవగుంట భరత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తొట్టంబేడు మండలంలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలు, కేక్ లకు బదులుగా పలు చోట్ల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలవగుంట భరత్ రెడ్డి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ. 10 లక్షల విరాళం



**గంగవరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదల్లో చిక్కుకొని కొట్టి మెట్టాడుతున్న వరద బాధితులను ఆదుకునేందుకు స్థానిక మదర్ థెరిసా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సేకరించిన విరాళాలు మొత్తం రూ. 10లక్షలు చెక్కును సీఎం సహాయ నిధికి ఈ నెల 12 న కళాశాల చైర్మన్ ఎమ్ఆర్ సునీల్ అమరావతి లోని సచివాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు మేరకు వరద బాధితులను ఆదుకునేందుకే విరాళాలను సేకరించి సీ ఎం సహాయ నిధికి అందజేయడం జరిగిందన్నారు. భారీ వర్షాల కారణంగా వరదల్లో చెప్పుకొని సర్వం కోల్పోయిన విజయవాడలోని బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి విరాళం అందించిన మదర్ థెరిసా కళాశాల చైర్మన్ ఎమ్ ఆర్ సునీల్ ను మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రత్యేక పూజలందుకున్న వైష్ణవి దేవి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని, వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## నిమజ్జనానికి వెళ్లిన గణపతయ్య



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఒక్కొక్కటిగా ,వీధి, వీధిన ప్రారంభమైన నిమర్జనాలు,పట్టణం లో మారుమ్రోగిన గణపతి నామస్మరణలు,అదరగొట్టిన డ్యాన్స్ లు,బళ్ళారి డ్రమ్స్ తో దద్దరిల్లిన చౌడేపల్లి బజారు వీధి, రామాలయం వీధి,నేతాజీ నగర్, చిట్రెడ్డిపల్లిలో స్వామి వారి లడ్డూ పదకొండు వేలా ఏడువందలు పలికింది,అలాగే కలిశం చెంబు రెండువేలా ఐదువందలు,బొడ్డు కాయిన్ ఏడువేలా ఐదువందలు పలికింది. ఇలా ఒక్కొక్కటిగా ఉదయం పదకొండు గంటలకు ప్రారంభమైన వినాయక నిమర్జనాలు రాత్రి ఏడు గంటల వరకు వీధివీధినా గణపతులు,ఎటుచూసినా రంగులే రంగులు,గుర్తుపట్టడానికి కూడా వీలులేని విధముగా ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని, బళ్ళారి డ్రమ్స్‌తో ఆటపాటలతో,ఘనంగా నిమర్జన కార్యక్రమం చేశారు.

# జనగణనతోనే బీసీలకు రాజ్యాంగ పలాలు





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 60 శాతం ఓట్లతో జనాభా కలిగిన బీసీల జనగణను చేపట్టినప్పుడే రాజ్యాంగ ఫలాలు వారికి అందుతాయని బీసీఈఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు టి గోపాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్ట భాస్కర్ యాదవ్ అన్నారు. జిల్లా బీసీఈఎఫ్ కార్యాలయంలో ఆదివారం బిసిఈఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1931 తర్వాత దేశంలో బీసీ జనగణన జరగలేదని 93 సంవత్సరాలు గడిచిన బీసీ జనాభా లెక్కల తేలిక కేవలం కాకి లెక్కలతో ఇప్పటికీ అరకొర రిజర్వేషన్లు ఇస్తున్నారన్నారు. ఇతర సామాజిక వర్గాల లెక్కలు ప్రతి పది సంవత్సరాలకు ఓసారి జన గణ మన పేరుతో చేస్తున్న బీసీలు లెక్కలు తేల్చడంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా సమావేశంలో కమిటీ పలు తీర్మానాలు చేశారు. అందులో బీసీ కుల గణన గురించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్లో కూడా బీసీ జన గణన జరిపి మేమెంతో మాకంతా రాజ్యాంగం హక్కులు కల్పించాలన్నారు. బీసీలు జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ అవకాశాలు ప్రభుత్వములో నామినేటెడ్ రాజ్యాంగ పదవులు బీసీ అధికారులకు కీలకమైన పోస్టింగులు బీసీలకు రాజ్యాధికారం తదితర అంశాల గురించి కూలంకషంగా చర్చించామని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన తెలుగు రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రి కాలేకపోయినారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతం జనాభా, ఓట్లు గల బీసీల్లో ఐక్యత కొరవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. బిసి వర్గాల్లో చైతన్యపరిచి సమైక్యంగా రాజ్యాధికారం కొరకు పోరాడి స్వతంత్రంగా రాజ్యాధికారం సాధించటం కోసం త్వరలో చేపట్టబోయే బీసీ కుల జాతీయ సమా వేశాన్ని గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీసీఈఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ బాబు, ముఖ్య సలహాదారు పాపయ్య నాయుడు, జిల్లా నాయకులు గణేష్, బాబు, సురేష్, మల్లికార్జున్, విజయ్ కుమార్, ఏడుకొండలు, వినోద్, వెంకట, చరణ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై స్వప్న

**– నూతన ఎస్సైని కలిసిన ముస్లిం పెద్దలు**

**ఓజిలి, మేజర్ న్యూస్:** మండలంలోని ముస్లింలకు 'మిలాద్ ఉన్ నబీ 'శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఎస్ఐ కె.స్వప్న నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓజిలి ఎస్ఐ కె. స్వప్నను ఓజిలి మండల లోని ముస్లిం పెద్దలు ఆదివారం మర్యాదపూర్వకంగా ఆమె ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారితో మాట్లాడుతూపేదవారికి, సామాన్య



ప్రజలకు పోలిస్ స్టేషన్ లో న్యాయం జరిగేలా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అప్పుడే పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు గౌరవం పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓజిలి ఎస్ఐ కె. స్వప్న మాట్లాడుతూ ఓజిలి మండల ముస్లిం సోదరి సోదరీమణులకు 'మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన దాతృత్వం, కరుణ, ధార్మిక చింతన, సర్వ మానవ సమానత్వం, ఐకమత్యం మానవాళికి సదా అనుసరణీయమనిఆమె అన్నారు. భక్తిశ్రద్ధలతో ఈ పండుగ జరుపుకోవాలని కుటుంబ సమేతంగా ఆనందంగా ఉండాలని అల్లా దయతో సంతోషంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ .ఖలీల్ భాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ రఫీ, ఎస్కే ఖలీల్ భాషా, దర్గా పెద్దలు షేక్. మహబూబ్ బాషా, ఎస్.కె.జిలాని, నజీర్ సాహెబ్, షేక్.రియాజ్, దర్గా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ





**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనము లో గుర్రం విజయ్ బాబు దాతృత్వంలో 20మంది దివ్యాంగులకుమయూరి శ్యామ్ యాదవ్ చేతుల మీదుగా కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ జే.వి.వి ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రోగ్రాం కి దాతగా వ్యవహరించిన గుర్రం విజయ్ బాబును అభినందించారు. గత సంవత్సరం నుంచి దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేయడం హర్షనీయమని దివ్యాంగులు ఏ విషయంలో అధైర్య పడకుండా ఉండాలని మూడు అడుగులు ఉన్న దివ్యాంగురాలు ఐఏఎస్ కలెక్టర్ గా పనిచేస్తున్నారని అదేవిధంగా అనేక రంగాల్లో విభిన్న ప్రతిభను చాటుతూ అందరికీ ఆదర్శప్రా యంగా నిలుస్తున్నారని. మీరు అంగవైకల్యాన్ని అధిగమించి మీ యొక్క ధైర్యాన్ని చాటుతూ ముందుకు సాగాలని కోరారు. జే.వి.వి తో కలిసి నేను కూడా మంచి కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, మాముడూరు రాదయ్య, మధుసూదన్, పవన్ కుమార్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస ఆచారి, జగదీష్, సురేష్, జానా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై దృష్టి పెడదామన్న నేదురుమల్లి



**గూడూరు(వాకాడు), మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి వైసీపీ ఇన్చార్జి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి సూచించారు. వాకాడులోని తన నివాసంలో ఆదివారం కోట, వాకాడు మండలానికి చెందిన పలువురు నాయకులు రామ్ కుమార్ రెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల లోని పలు సమస్యల మీద, ఇసుక, సిలికా, గ్రావెల్ వంటి విషయాలపై వైఎస్ఆర్సిపి నాయకులతో చర్చించారు, ప్రతి సమస్య మీద ఆలోచనతో పని చేయాలన్నారు, ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఇప్పటి నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు బలోపేతమై ముందుకు సాగాలన్నారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ నాయుడు,రవి శేఖర్ రెడ్డి, నాగూర్ రెడ్డి, దువ్వూరు భార్గవ్, పెంచల రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి,దేవారెడ్డి నాగూర్ రెడ్డి, పల్లెమల్లు విజయ్ సారధి రెడ్డి,కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

**గూడూరు(చిల్లకూరు), మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం కడివేడు గ్రామం వద్ద ట్రాక్టర్ బోల్తా కొట్టి ఆరుగురికి గాయాలయ్యాయని ఎస్ఐ సురేష్ బాబు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో గణపతి నిమజ్జనం కోసం తూపిలిపాళెం వద్ద సముద్రం కి వెళ్లి వస్తూ ఎదురు వస్తున్న టిప్పర్ ను తప్పించబోయి పొలాల్లో కి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదం లో గాయపడిన ఆరుగురు వ్యక్తులను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రపంచానికే ఆదర్శం భారత రాజ్యాంగం

**ఆధునిక సమాజానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్**

**అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి పాటుపడతాం**

**విగ్రహ ఆవిష్కరణలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఆధునిక సమాజానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ప్రపంచ మేధావిగా దళితుల ఆశా జ్యోతిగా కీర్తింపబడుతున్న ఆ మహనీయునికి మనం ఏమిచ్చి రుణం తీర్చుకోగలమన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయడమే ఆయనకు మనమందించే ఘనమైన నివాళి అని తెలియజేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం సుబ్రహ్మణ్యం నేతృత్వంలో పెనుమూరు మండలం, కలవకుంట పంచాయితీ, ఎగువ పూనేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, రిటైర్డ్ డిజిపి సునీల్ కుమార్, విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప, గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు డాక్టర్ వి.ఎం.థామస్, మురళీ మోహన్, రిటైర్డ్ ఎస్పీ చిన్నస్వామి ముఖ్యఅతిధులుగా హాజరై ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఆధునిక మానవ మనుగడకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఓ దిక్సూచి అన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు అన్ని రకాల అభివృద్ధి చెందేందుకు అవకాశం లభించిందన్నారు. అంబేద్కర్ ద్వారా లభించిన రిజర్వేషన్ల వల్లే, ఆయన వారసులుగా తాము కూడా రాజకీయ రంగంలో రాణించేందుకు అవకాశం లభించిందన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా తన నియోజక వర్గాన్ని ప్రగతి పథంలో నడిపించడమే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తు న్నానన్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసి చిత్తూరు పార్లమెంటు పరిధిలో చేపట్టబోయే సంస్కరణలకు సంబంధించి, వినతి పత్రాలను సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే పాకాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో కొత్త రైల్వే కోచ్ డిపో నిర్మాణానికి బీజం పడినట్లు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల సహకారంతో చిత్తూరు పార్లమెంటు పురోభివృద్ధికి పాటుపడుతున్నానన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడిచి దళితుల శ్రేయస్సుకోసం తన వంతు కృషి చేస్తానన్నారు. గంగాధర నెల్లూరు శాసనసభ్యులు విఎం.థామస్ మాట్లాడుతూ తన నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే తన సంకల్ప మన్నారు. తద్వారా గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు వీలవుతుంద న్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుంద న్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ద్వారా తనకు లభించిన అవకాశాన్ని దళితుల అభ్యున్నతికే అంకితం చేస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించినట్లు దళితులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తాను కోరుకున్నట్లు తెలియజేశారు. పూతలపట్టు నియోజకవర్గం లోని దళిత బహుజనలు రాజ్యాంగ ఫలాలను అందిపుచ్చుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరపాలక సంస్థ కార్పొరేటర్ అశోక్, డాక్టర్ యుగంధర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఎగువ పూనేపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో

# తిరుపతి జిల్లా కలెక్టర్ దంపతులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆదివారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ కుటుంబ సభ్యులు విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు స్వాగత ఏర్పాటు చేసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక రాహు కేతు పూజలు చేయించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.



# చాట్ బాట్ ద్వారా రూ.4.96 కోట్ల విలువగల ఫోన్లు రికవరీ

**జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:**

చాట్ బాట్ ద్వారా ఇప్పటివరకు రూ.4కోట్ల 96 లక్షలు విలువచేసే 2335 సెల్ ఫోన్లు రికవరీ చేసినట్లు ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు చిత్తూరు పోలీస్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 8 దశల్లో నాలుగు



కోట్ల 96 లక్షల విలువచేసే 2336 సెల్ ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు. నేడు 8వ దశలో 66 లక్షలు విలువచేసే 305 సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు. ఎవరైనా వారి సెల్ ఫోన్లను పోగొట్టుకుంటే చార్ట్ బాట్, లేదా సీఈఐఆర్ ద్వారా ఆన్లైన్లో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అనంతరం బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించారు. ప్రతిభ కనబరిచిన బాపూజీ, శివకుమార్, దేవరాజులు, జగపతి, రఘురామన్, శ్రీనివాసులు, సీఐ ఉమామహేశ్వర్ తదితరులకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎస్బిఐ భాస్కర్ పాల్గొన్నారు.



# మోక్షగుండం విశ్వేశ్వరయ్య భావితరాలకు ఆదర్శం

**కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్ సునీల్ రాజ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఇంజనీర్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతరత్న మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని సెప్టెంబర్ 15న ఇంజనీర్ల దినోత్సవంగా వేడుకను జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. మోక్ష గుండం విశ్వేశ్వ రయ్యని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో మోక్ష గుండం విశ్వేశ్వరయ్య ఒకరని, ఇంజనీర్‌గా మన దేశ ఖ్యాతిని నలుదిశలా చాటి ఇంజనీరింగ్ రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించారని తెలిపారు. ఆయన మార్గదర్శకత్వంలో నిర్మాణాలు నేటికీ అవి చెక్కుచెదరలేదని తెలిపారు. కృష్ణ రాజ సాగర్ ఆనకట్ట, బృందావన్ గార్డెన్, భద్రావతి ఉక్కు కర్మాగారం, దక్కన్ ప్రాంతంలో నీటిపారుదల వ్యవస్థ, స్వయంచాలిత వరదనీటి గేట్లు (పూనాదగ్గర), హైదరబాద్‌కు వరద నీటి రక్షణ వ్యవస్థ, విశాఖపట్టణం రేవులో భూకోతను నివారించడం, తిరుమల, తిరుపతి మధ్య రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక,ఆసియాలోనే మొదటి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్,మైసూర్ సబ్బుల ఫ్యాక్టరీ,శ్రీ జయాచామరాజేంద్ర పాలిటెక్నిక్ కళాశాల, బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, మైసూర్ చక్కెర మిల్లులు విశ్వేశ్వరయ్య కృషికి నిదర్శనాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకరబాబు మాట్లడుతూ బావి ఇంజినీర్లు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని విద్యార్థులు పరిశోధనలు దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. అనంతరం కళాశాలలో వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్‌రాజ్ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గంగాధరన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**గూడూరు నియోజకవర్గం :**
1. చిల్లకూరు, 2. వాకాడు, 3. కోట

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కిలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రావారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 29 సంవత్సరాల తరువాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అయినా చిన్నబ్బరెడ్డి, పద్మనాభనాయుడు, కృష్ణమనాయుడు, కృష్ణమ్మ, రామ్మూర్తి, సిరాజ్ భాష లను సన్మానించి సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి అటెండరు రామచంద్రయ్యను సన్మానించారు. తరవాత ఒక్కొక్కరూ గురువులను ఉద్దేశించిమాట్లాడుతూ ఆనాడు మీరునేర్పిన విద్య,క్రమశిక్షణ వలన కొందరు సైనికులుగా,సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా, టీచర్లుగా, వ్యాపారస్తులుగా వివిధ రంగాలలో ఉన్నతస్థానాలలో ఉన్నామని చెప్పారు.అలాగే పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి తమవంతు కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్లకుమార్, గుత్తారాజేష్, సురేష్, పెద్దినేనికిషోర్, నాగేశ్వరరావు, సుధాకర్, జగదీష్, చెంగ్రాయులు, హరి, శేషు, శివ, భారతి, జయసుధ, ప్రభావతి, శ్యామల, ఉమ తదితర విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ముదిరెడ్డిపల్లిలో పెద్దిరెడ్డి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని పందిళ్ళ పల్లి గ్రామపంచాయతీ ముదిరెడ్డిపల్లికి చెందిన వైకాపా నాయకులు,మాజీ మండల ఉపాధ్యక్షులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి సతీమణి శోభ మరణించిన విషయం తెలిసినదే ఆదివారం శోభ పెద్దకర్మ సందర్బంగా పుంగనూరు శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, తంబళ్ళపల్లి శాసన సభ్యులు ద్వారకానాథ్ రెడ్డి, చౌడేపల్లి జడ్పిటీసి నడింపల్లి దామోదర్ రాజు, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, వైస్ఎంపిపి సుధాకర్‌రెడ్డి, సర్పంచులు ఓబుల్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు రవికుమార్, వెంకట్రమణ, జంగాలపల్లి చిన్నబ్బ, ఓదులపేట సుబ్రమణ్యం, రాధాకృష్ణా రెడ్డి, దుర్గసముద్రం చెంగారెడ్డి, డిష్ సూరి, పరికిదొన బాబు తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మునిసిపల్ హైస్కూల్ 1996-97 వబ్యాచ్ 10 వతరగతి విద్యార్థులు ఆదివారం ఎస్డికె నగర్ సీఎం ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొమ్మనా మధుసూదన్‌రావ్, స్మార్ట్ గయ్స్ అధినేత గంజీ సుబ్బారాయులు, చంద్ర, సుకుమార్, భాగ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వారి గురువులను సన్మానించి జ్ఞాపికలు అందించారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**గంగవరం, మేజర్‌న్యూస్:** మండలంలోని డ్రైవర్స్ కాలనీ సమీపంలో చెన్నై- బెంగళూరు రహదారిపై నూతనంగా ఏర్పాటైన వినాయక పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. వ్యాపారంలో నమ్మకం ఎంతో ముఖ్యమైనదని వినియోగదారులకు మంచి నమ్మకం కలిగించినపుడే వ్యాపారం వృద్ధి చెందుతుందని, లాభార్జనే ధ్యేయంగా కాకుండా మంచిపేరును తెచ్చుకునేలా వ్యాపారాన్ని కొనసాగించాలని నిర్వాహకులకు ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడు, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నాయుడు,కిరణ్ కుమార్, పెట్రోల్ బంక్ యాజమాన్యం ఇదేష్, కల్పన ఎలక్ట్రికల్స్ అధినేత నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** రెండో పట్టణ పరిధిలోని ఇందిరా నగర్ సమీపంలో ఉన్న మోదుగవనం శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం లో వినాయక చవితి ఉత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. స్వామి వారికి విశేషాలంకరణ హోమాలు సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. మోదుగవనం విఘ్నేశ్వర స్వామి దేవస్థానం లో ఈ నెల ఏడో తేదీ నుండి వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా సాగాయి చివరి రోజు గణనాథుడికి విశేషాలంకరణ ఏర్పాటు చేసి గణపతి హోమం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పండరి భజన భక్తులను ఆకట్టుకుంది. భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి అన్నప్రసాదాల స్వీకరించారు.

## ఎస్సైను కలిసిన తెలుగు తమ్ముళ్లు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సాధారణ బదిలీల భాగంలో మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె నాగరాజు ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా సంచి కృష్ణయ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు,హరి నాయుడు,యుగంధర్,గురవయ్య,పూనబాక పోలయ్య,తళ్వాయిపాడు మాజీ సర్పంచి శీనయ్య, మురళి నాయుడు,చంద్ర,కందలి రమణయ్య,రమణయ్య, మేకపిల్ల రవి, మేకపిల్ల వెంకటేష్, మారబత్తిన గురవయ్య, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ఉత్సవంలో ఎమ్మెల్యే

### - సీఎం సహాయ నిధికి విరాళం





**గూడూరు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా దివిపాలెం పంచాయతీ అడివిలో వినాయకుని దేవాలయంలో జరుగుతున్న పూజ కార్యక్రమంలో ప్రజలతో కలసి ఎంఎల్ఏ సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ గత ప్రభుత్వ అప్పుల పాలన నుండి ఇపుడిప్పుడే రాష్ట్రం అన్ని పథకాలను అమలు చేసే దిశలో ఇలా వరద రావడం చాలా బాధకారం అన్నారు. అయినప్పటికీ మా నాయకుడు ఎక్కడా వెనక్కి తగ్గకుండా అందరిని సమన్వయం చేస్తూ వారు కూడా అక్కడే ఉంటూ వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఎన్నికల హామీలలో ఏవైతే చెప్పారో అవి ఖచ్చితంగా చేసే సమర్థత గల నాయకులు చంద్రబాబు అని ఆ భగవంతుడు మా నాయకుని ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా చిన్నారులు అక్కడ వేస్తున్న కోళాటం తిలకించి పిల్లలకు అభినందనలు తెలిపారు. అనంతరం అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాటంబేటీ శివ కుమార్, పిట్టి నాగరాజు, ఏసుపాక పెంచలయ్య, బట్టేపాటి కృష్ణయ్య, రావూరు సురేంద్ర, చంద్ర, బెజవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పలువురు సిఎసహాయనిధికి అందించిన విరాళాలు స్వీకరించారు. డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కి తోడుగా కోట మండలం జనసేన నాయకులు అల్లం బాబు, గుమ్మడి చంద్ర, మున్నా, సతీష్, కృష్ణా, కోటయ్య తదితరులు కలిసి 50 వేల రూపాయులు చెక్కును శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ కు అందించారు. గూడూరు పట్టణంకు చెందిన వెటర్నరీ ఎడి సురేష్ గారు 25 వేల రూపాయులు చెక్కు ను శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ కి అందించారు. ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వరద బాధితులకు మీ సహాయం అందించాలని కోరారు.

## సేవాతత్పరుడు గుండాల నాయక్

### సంతాప సభలో గిరిజన సంఘాల నేతలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం తపిస్తూ వారికి అన్న విధాలుగా సహాయ సహకారాలు అందించిన సేవాతత్పరుడు బాణావత్ గుండాల నాయక్ అని గిరిజన సంఘాల ప్రతినిధులు కొనియాడారు. ఇటీవల మృతి చెందిన గిరిజన సంక్షేమ జిల్లా ప్రధాన కార్యదర్శి, భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బాణావత్ గుండాల నాయక్ సంతాప సభ ఆదివారం గిరిజన భవన్ లో ఉమ్మడి చిత్తూరు జిల్లా గిరిజన సంక్షేమల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల నాయక్ చిత్రపటానికి గిరిజన సంఘ నేతలు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండాల నాయక్ గిరిజనుల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఎటువంటి స్వార్థం లేకుండా గిరిజన తండా ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి గిరిజన ముద్దుబిడ్డగా నిలిచారన్నారు. గుండాల నాయక్ మరణం గిరిజన ప్రజలకు తీరని లోటని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా గిరిజనుల సంక్షేమానికి ఆయన అందించిన సేవలు మరువలేనివి కొనియాడారు. వారి కుటుంబానికి గిరిజన సంఘ నేతలు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన భవన్ అధ్యక్షులు వెంకటరమణ నాయక్, ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి శ్రీనివాసులు, కోశాధికారి సురేంద్రబాబు, సుమన్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బాణావత్ శివ నాయక్, ఎస్టీ సెల్ సభ్యులు ఒడిత్య శంకర్ నాయక్, పాలిత్యశివ శంకర్ నాయక్, సర్పంచ్ ఎం సుధాకర్ నాయక్, బి రామకృష్ణ నాయక్, ఎరుకుల యానాది బంజారి షికారి సంఘాల నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు



**రామచంద్రాపురం మేజర్ న్యూస్:** గత తొమ్మిది రోజులుగా గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గ్రామ గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా వినాయకుమ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అందులో భాగంగా తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం పద్మావళిపురంలో వినాయకుని ఏర్పాటు చేశారు. ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో వినాయక స్వామికి గ్రామస్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. స్వాములవారికి దీప దూప నైవేద్యాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. తొమ్మిది రోజుల గ్రామంలో అంబరాన్ని అంటే విధంగా ఉత్సవాలను నిర్వహించారు. తొమ్మిదవ రోజు అయిన ఆదివారం సాయంత్రం వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వాముల వారికి ప్రత్యేకంగా పూజ నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళ వాయిద్యాలు మేళ తాళాలతో, డ్రమ్ముల శబ్దాలతో చెక్కభజనలతో స్వామివారి నిమజ్జన ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తులు చిన్న పెద్ద అని తేడా లేకుండా ఊరేగింపులో చిందులు వేశారు. విభజన ఊరేగింపు అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో పద్మావళిపురం పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకుని పై దాడి కేసులో నలుగురు అరెస్ట్

**- డి.ఎస్.పి సాయినాథ్**

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** యువకులపై దాడి చేసిన నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ సాయినాథ్ తెలిపారు. ఆదివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ శుక్రవారం చిత్తూరు నగరం సంతపేటకు చెందిన వసంత్ అనే యువకుడు తిరుపతిలో విధులు నిర్వహిస్తుండేవాడని, తన తల్లి చనిపోవడంతో 12వ రోజు కార్యానికి చిత్తూరుకు వచ్చి తన పక్కింటి వాళ్ళతో కలిసి బైక్లో కట్టమంచి వినాయక నిమజ్జనాన్ని చూసుకొని చర్చి వీధిలోని అపూర్వ టెక్స్టైల్ వద్ద వస్తూ ఉండగా వెనక నుండి అరుణ్ అనే యువకుడు బైక్ను ఢీకొట్టాడు. దీంతో ఇద్దరు ఘర్షణ పడ్డారు. కక్ష సాధింపుగా సంతపేట లిల్లీ బ్రిడ్జి వద్ద కాపుకాసి రాత్రి 11.30 కి అరుణ్ తన ఇద్దరు కొడుకులతో పాటు పని మనిషిని కలుపుకొని వసంత్ పై దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వసంత్ కు 20 కుట్లు పడింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో టూ టౌన్ సీఐ నెట్టి కంటయ్య, ఎస్ఐ ప్రసాద్ తో కలిసి కేసు నమోదు చేసి నిందితులైన అరుణ్, యశ్వంత్, గిరీష్ జయరాం చిట్టిబాబు లను అరెస్ట్ చేయగా, ఇందులో ఒకరు మైనర్ కావడంతో నలుగురి పైన నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసామని డిఎస్పి సాయినాథ్ తెలిపారు.

